# కౌంటింగ్ రోజు నగరంలోకి బయటి వ్యక్తులు ప్రవేశించరాదు

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వినోద్‌కుమార్**



**అనంతపురం కలెక్టరేట్, జూన్ 2 ప్రభాతవార్త**

ఈ నెల 4వతేదీన జరిగే కౌంటింగ్ రోజు అనంతపురం జిల్లాలోకి బయటి వ్యక్తులు ప్రవేశించరాదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. నగరంలోని లాడ్జీలు, హోటళ్లు, కమ్యూనిటీహాళ్లు, షాధీఖానాల్లో, కళ్యాణమండపాల్లో బస చేయడానికి ఏజెంట్లు అనంతపురంకు 3వతేదీ రాత్రి రావాలన్నారు. ఇతర జిల్లాకు చెందిన కుటుంబాలు, వారి కుటుంబ సభ్యులు, మతపరమైన వారు మాత్రమే అనుమతించబడరతారన్నారు. బయట వ్యక్తులకు ఎలాంటి అనుమతి లేదన్నారు. జిల్లా బయట వ్యక్తులు, ఇతర ప్రాంతాలకు చెందిన వారు కౌంటింగ్ రోజు ఎలాంటి పరిస్థితుల్లోనూ జిల్లాలోకి ప్రవేశించడానికి ఇక్కడ వుండడానికి వీలులేదన్నారు. ఎవరైనా అలా వుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నగరంలోని లాడ్జీలు, హోటళ్లు, కమ్యూనిటీహాళ్లు, షాధీఖానాల్లో, కళ్యాణమండపాల్లో బస చేయడానికి ఎవరైనా వస్తే వారి ఐడి కార్డులు, పూర్తి వివరాలు తీసుకోవాలని, జిల్లా, ఇతర బయట వ్యక్తులకు ఎవరికి వాటిలో ఉండడానికి అనుమతి ఇవ్వరాదన్నారు. ఎవరూ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించరాదన్నారు. నగరంలోని లాడ్జీలు, హోటళ్లు, కమ్యూనిటీహాళ్లు, షాధీఖానాల్లో, కళ్యాణమండపాలకు విఆర్ఒలను అలాట్ చేయడం జరిగిందని వారు నిరంతరం వాటిపై నిఘా వుంచడం జరిగిందన్నారు. ఎన్నికల కౌంటింగ్ జరిగే జెఎన్‌టియు బిల్డింగ్ చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు కూడా ఇప్పటికే పోలీసులు నోటీసులు ఇచ్చారని, ప్రతి రోజు వాటిని విచారణ చేయడం జరుగుతుందని ఇతరులు ఎవరూ ఇళ్లలో వుంచుకోరాదని, ఎవరూ కూడా పోలీసులకు తప్పుడు సమాచారం ఇవ్వరాదన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ఎన్నికల కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 03 జూన్ 2024 పేజీలు : 04


# కౌంటింగ్ ప్రాంతాలలో నాలుగంచెల భద్రతతో ప్రశాంతత కౌంటింగ్ నిర్వహణ లక్ష్యం



మాట్లాడుతున్న ఎస్పీ మాధవరెడ్డి

**పుట్టపర్తి రూరల్ జూన్ 02 ప్రభాతవార్త**

కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ ఎత్తున పోలీసులు బలగాలని మోహరించి నాటుగంచల భద్రత నిర్వహించి ప్రశాంతంగా కౌంటింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నమని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు.కేంద్ర సాయుధ బలగాలు,రాష్ట్ర బలగాలు రంగంలో నిరంతరం డ్రోన్,సిసి కెమెరాలతో నిఘా ఉంచామని తెలిపారు.ప్రశాంత కౌంటింగ్ నర్విహించేందుకు సిబ్బందిని ఇద్దరు ఎస్పిలు,ముగ్గురు ఏఎస్పిలు,పదిమంది డిఎస్పీలు42,మంది సిఐలు 68 మంది ఎస్ఐలు,326 మంది ఏఎస్ఐలు,500మంది పోలీసులు,300 మంది హోంగార్డులు,60మంది మహిళా పోలీసులు తోపాటె 120 మంది ఏఆర్ కానిస్టేబుల్,80మంది ఏపిఎస్పి పోలీసులు,తో పాటు జిల్లా వ్యాప్తంగా 110,(క్యూఆర్టీ టీములు) ఏర్పాటు చేయడం జరాగిందని ఎస్పి తెలిపారు.అంతేకాక నిరంతరం డ్రోన్,సిసి కెమెరాలు పర్యవేక్షణ ఉంటుందన్నారు.కౌంటింగ్ జరిగే ప్రాంతంలో లోపల వెలుపల ఏర్పాటు వాహనాల పార్కింగ్ మరియు బందోబస్తు ఏర్పాటు పటిష్టంగా చేపట్టమన్నారు.లేపాక్షి గురుకుల పాఠశాల బిట్స్ కళాశాలలోకి వెళ్లోచ్చేందుకు ఎంట్రీ,ఎగ్జిట్ మినహాయించి మార్గాలేవి లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ఎన్నికల నియమాలు అమలులో ఉన్నందున జిల్లా వ్యాప్తంగా ఎటువంటి సంఘటనలు తలెత్తకుండా 144 సెక్షన్ విధిండం జరిగిందని 30 పోలీసు యాక్టులు అమలులో ఉన్నాయన్నారు.గుంపులుగా ఎవరు ఉండకూడదని కౌంటింగ్ అనంతరం 6 న సాయంత్రం వరకు ఎన్నికల నియమాలు వర్తిస్తాయని విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేవన్నారు.ముందస్తు అనుమతి లేనితే ఎలాంటి ర్యాలీలు సమావేశం నిర్వహించరాదన్నారు.బాణాసంచాలు కాల్చడం నిషేధం అన్నారు.ఏ చిన్న సంఘటనల జరిగినా సిసి కెమెరాలతో నిక్షిప్తమై ఉంటాయని తదుగుణంగా చర్యలు తీసుకోబడతాయని ఎస్పి హెచ్చరించారు.సోషల్ మీడియాలో రెచ్చగొట్టె పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు.నిరంతరం డ్రోన్ సిసి కెమెరాలతో నిఘా ఏర్పటు చేశామని పోలీస్ కార్యలయంలో కమాండ్ కంట్రోల్ నుండి సిసి కెమెరాలు ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు.ఎవరైన అల్లర్లు గొడవలు సృష్టిస్తే అటువంటి వారిపై తక్షణమే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి తెలియజేశారు.వారిపై నిరంతరం నిఘా ఉంటుదన్నారు.కీలకమైన కౌంటింగ్ ప్రక్రియను కూడా ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు.

# నాయకులు విహారాలకు..కార్యకర్తలు కారాగారాలకు..!

**- అల్లర్లు, దాడులకు పాల్పడినవారి పరిస్థితి - కేసులు తప్పించుకోవడానికి అష్టకష్టాలు**



అల్లర్లలో పాల్గొన్న కార్యకర్తలు, అభిమానులు

**తాడిపత్రి, జూన్2, ప్రభాతవార్త**

తాడిపత్రిలో పోలింగ్ రోజు, ఆ తర్వాత రోజు అల్లర్లు, దాడులు జరిగిన విషయం విదితమే. ఈ దాడుల్లో ఎమ్మెల్యే అభ్యర్థుల వెంట ఉండే ప్రధాన అనుచరులదే కీలక పాత్ర. వారే దగ్గరుండి అల్లర్లకు ప్రేరేపించి దగ్గరుండి కార్యకర్తలను అల్లర్లకు రెచ్చగొట్టారు. పోలింగ్ మరుసటి రోజు సాయంత్రం అయితే తాడిపత్రిలో ముందస్తుగానే పెద్ద సంఖ్యలో కార్యకర్తలను, పార్టీ అభిమానులను రప్పించుకొని బాణాసంచా, రాళ్లు ఇచ్చి దాడులకు ప్రోత్సహించారు. ఈ దాడుల్లో పాల్గొన్న వారిలో ప్రధాన అనుచరులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు.కానీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు బలైపోయారు. పట్టణ నాయకులు, మండలాల్లోని ద్వితీయ శ్రేణి నాయకులు పరారీలో ఉండగా కార్యకర్తలు మాత్రం జైళ్లకు పోయారు. అభ్యర్థుల వెంట నడిచిన ప్రధాన నాయక గణమంతా వేసవి విహార యాత్రల్లో మునిగి తేలుతున్నారని సమాచారం.

**జెండా మోసినందుకు జైల్లా..!**

పార్టీల జెండా మోసినందుకు తమను జైళ్లకు పంపిస్తారా..? అనుచరులను మాత్రం వేసవి విడిది కేంద్రాలకు పంపుతారా అంటూ కార్యకర్తలు రగిలి పోతున్నారు. తాడిపత్రిలో జరిగిన అల్లర్లలో పాల్గొన్నవారిలో కేవలం కార్యకర్తలే జైళ్లకు వెళ్లడం, ఓ ప్రధాన పార్టీ నేతలైతే తమ బాగోగులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం, నేతలెవరూ బెయిలుపై నుంచి బయటికి తెచ్చే ప్రయత్నాలు చేయకపోవడంతో పార్టీ కోసం ఇంతకాలం పనిచేస్తే మాకిచ్చే ప్రతిఫలం ఇదా అంటూ బాధపడుతున్నారు. వీరిలో తాడిపత్రి పట్టణం, తాడిపత్రి, యాడికి, పెద్దపప్పూరు, యల్లనూరు, పుట్లూరు మండలాలకు చెందినవారు ఉన్నారు. పోలీసు అధికారులు అల్లర్లకు సంబంధించిన వీడియోలను పరిశీలిస్తూ దొరికినవారిని దొరికినట్లు అరెస్టు చేస్తుండటంతో ముందస్తుగానే కొందరు నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కొంతకాలం జిల్లాలోకి రాకుండా నచ్చిన ప్రదేశాల్లో తిరిగిరండని పోటీచేసిన అభ్యర్థులే పంపించినట్లు వాదనలు వినిపిస్తున్నాయి. ఇందులో రౌడీషీటర్లు, ద్వితీయశ్రేణి నాయకులు ఉన్నారు. మరికొందరు గ్రామస్థాయి నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు అల్లర్లలో పాల్గొనక పోయినా అరెస్టుల భయంతో అజ్ఞాతంలో గడుపుతున్నారు. కానీ కార్యకర్తలు మాత్రం దొరికిపోయి జైళ్లలో మగ్గిపోతున్నారు. పార్టీలను నమ్ముకొని ఏళ్ల తరబడి జెండా మోసినవారంతా ప్రస్తుతం ఊచలు లెక్కపెడుతున్నారు. వారిని నమ్ముకున్న కుటుంబాలు ఇంటి పెద్దదిక్కు లేక దిగాలుగా కాలం వెళ్లదీస్తున్నాయి. చేతికొచ్చిన కొడుకులు జైలుపాలవడంతో ఎప్పుడొస్తారో..ఎలా ఉన్నారో అంటూ తల్లిదండ్రులు మనోవేదనకు గురవుతున్నారు. తమవారు జైలులో ఉంటే బెయిల్‌పై విడుదల చేయించే ప్రయత్నాలు చేసే నేతలు కూడా లేరని నిందితుల కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

**కేసులు తప్పించుకోవడానికి అష్టకష్టాలు**

దాడులు, అల్లర్ల కేసుల్లో ప్రధాన అభ్యర్థులతో పాటు వారి ప్రధాన కుటుంబ సభ్యులు కూడా ఇరుక్కోవడంతో కార్యకర్తలను పట్టించుకునేనాథుడే లేకుండా పోయాడు. ఇప్పుడు కేసుల నుంచి తప్పించుకోవడానికి పార్టీ అభ్యర్థులే తీవ్రంగా శ్రమిస్తున్నారు. మొన్నటి వరకు ముందస్తు బెయిల్ కోసం వారు కష్టపడ్డారు. దీంతో కార్యకర్తలను బెయిల్‌పై విడుదల చేయించే ఆలోచన చేయడం లేదు. ఎన్నికల ఫలితాలు వెలువడేంత వరకు సుదూర ప్రాంతాల్లో తలదాచుకోవడానికి, కేసుల నుంచి తప్పించుకోవడానికి గ్రామస్థాయి నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు అష్టకష్టాలు పడుతున్నారు. ఈ సారి తమ వారు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా కాపాడుకుంటామని దాడుల్లో పాల్గొని జైలుపాలైన కార్యకర్తల కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు.

# ఓట్ల లెక్కింపునకు 100 శాతం సన్నద్ధంగా ఉన్నాం

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్**




వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న దృశ్యం



పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 2 ప్రభాతవార్త**

వెలగపూడి ఏపి సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆదివారం సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్ ఏర్పాట్లు, ఎన్నికల సంబంధిత సమస్యలు, ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఖచ్చితమైన ఫలితాలను త్వరితగతిన ప్రకటించేందుకు జిల్లాల వారిగా చేస్తున్న ముందస్తు ఏర్పాట్లు, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, తదితరులతో మీడియా కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా సమీక్ష నిర్వహించారు.

అనంతపురం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి విసి హాల్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 4వతేదీన ఓట్ల లెక్కింపునకు 100 శాతం పూర్తిగా సన్నద్ధంగా వున్నామని పేర్కొన్నారు. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ అనంతపురం జెఎన్‌టియులోని మూడు బ్లాక్‌ల్లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ నియోజకవర్గానికి, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అత్యంత పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, సిసి కెమెరాల ఏర్పాటు చేపట్టామన్నారు. కౌంటింగ్ పూర్తయిన తరువాత చేపట్టాల్సిన కార్యకలాపాలపై అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. సజావుగా కౌంటింగ్ ప్రక్రియను చేపట్టేందుకు అన్ని విధాల సంసిద్ధంగా వున్నామని అన్ని రకాల ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో మోడల్‌కోడ్ ఆఫ్ కాండెక్ట్ ప్రకారం నడుచుకోవాలని రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు పలు పర్యాయాలు సమావేశాలు పెట్టి వారికి కౌంటింగ్ అంశాలు వివరించామని, అభ్యర్థులు, ఏజెంట్లకు ఐడి కార్డులు, వాహనాల పాసుల గురించి తెలియచేశామన్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్, ఈటిపిబిఎస్, పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు, ఈవిఎంల్లో పోల్డ్ అయిన ఓట్ల లెక్కింపునకు అవసరమైన శిక్షణ కార్యక్రమాల నిర్వహణ, రౌండ్ల వారిగా ఫలితాల ట్యాబులేషన్, ఎన్కోర్‌లో ఫీడ్ చేయడం, అందుకు అవసరమైన ఐటి సిస్టంల ఏర్పాటు, ఓట్ల లెక్కింపు పూర్తయిన తదుపరి ఈవిఎంలను సీల్ చేసే విధానంపై అవగాహన, స్టేట్యూటరీ నివేదిక, రౌండ్ వైస్ నివేదికలు పంపించేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు ఈ నెల 8వ తేదీలోపు నివేదించాల్సిన ఇండెక్స్ కార్డు రూపొందించే విధానం, మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు, తదితర అంశాలపై జిల్లాల వారిగే జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, వి.శ్రీనివాసులురెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, జి.వెంకటేష్, శిరీష, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఒ రమేష్‌రెడ్డి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, నోడల్ అధికారి సురేంద్ర, ఎన్ఐసి డిఐఒ రవిశంకర్, కలెక్టరేట్ ఏఒ అంజన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో 'మాణిక్యం'

**❖ కొత్తబరవడి సృష్టిస్తున్న అనంత మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు**

**❖ వైద్యులకు ఆదర్శంగా నిలుస్తున్న వైనం ❖ క్లిష్టతరమైన సర్జరీలు చేయడంలో అందవేసిన చేయి**

**❖ ఆధునీకరణకు నోచుకుంటున్న కళాశాల భవనాలు ❖ పలువురి ప్రశంసలు అందుకుంటున్న ప్రిన్సిపాల్**



అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు

*అనంతపురం, జూన్ 3, ప్రభాతవార్త ప్రతినిధి*

***వైద్యరంగంలో అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మాణిక్యరావు తనకంటూ చెరగని ముద్రవేశారు. కొత్తబరవడిని సృష్టిస్తూ ఎందరో వైద్యులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కొన్ని వేల సర్జరీలు చేసిన ఘనత ఆయనది. అందులోనూ క్లిష్ట, సంక్లిష్టతరమైన సర్జరీలను అలవోకగా చేసి ఎందరో వైద్యులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. మెరుగైన వైద్యం అందించడం, పేదల ఆరోగ్యాన్ని కాపాడడం వంటి పనులు చేస్తూ ప్రభుత్వ వైద్యానికి మంచి గుర్తింపు తీసుకొస్తున్నారు ముఖ్యంగా ఉపాధ్యాయ కుటుంబం నుంచి వచ్చిన ఆయన వైద్య రంగంలో ఓ 'మాణిక్యం'లా వెలుగొందుతున్నారు. వైద్య యూనియన్లలో అనేక పదువులు అలంకరించారు. ఉద్యోగుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. టెన్నిస్, బాడ్మింటన్ క్రీడల్లో కూడా ఆయన దిట్ట. ప్రస్తుతం అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆయన అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. జిల్లాకు వచ్చిరాగానే ఉద్యోగుల సహకారంతో సమస్యలను గుర్తించి మంచి సేవలను అందిస్తున్నారు. మెడికల్ విద్యార్థుల్లోను ఆత్మస్థైర్యం నింపుతూ, ఉద్యోగుల్లో చైతన్యం తీసుకొస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలను అభివృద్ధి వైపు నడిపిస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు.***



అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల

**ఉపాధ్యాయ కుటుంబం నుంచి వచ్చిన వారు...**

అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కర్నూలు నగర వాసి. ఆయన తల్లిదండ్రులు ఎస్.కోటయ్య, లక్ష్మిదేవమ్మలు ఉపాధ్యాయులు. ఆయన విద్యాభ్యాసమంతా కర్నూలులోనే సాగింది. కర్నూలులోనే 1981 సంవత్సరంలో ఎంబిబిఎస్ చేరారు. తిరుపతిలో ఒక సంవత్సరం, కర్నూలులో రెండు సంవత్సరాలు ఎమ్‌డి చేశారు. అనంతరం 1991-92లో పాండిచ్చేరిలోని జవహార్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో రెసిడెంట్ డాక్టరుగా పని చేశారు. 1994 సంవత్సరంలో కోడుమూరు పిహెచ్‌సిలోను, 1995లో గోనగండ్ల యుపిహెచ్‌సిలలో పని చేశారు. 1997లో కర్నూలుకు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పదోన్నతిపై వచ్చారు. 2012 నుంచి అసోసియేట్ ప్రొఫెసర్‌గా అనేక సేవలు అందించారు. 2022 సంవత్సరంలో గైనకాలజిస్టు హెచ్‌వోడిగా కొన్ని నెలలు అనంతపురం జిల్లాలో పని చేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా కర్నూలుకు వెళ్లారు. 2023 సంవత్సరంలో పదోన్నతిపై అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

**వేల ఆపరేషన్లు చేసిన ఘనత ఆయనది...**

ప్రిన్సిపాల్ మాణిక్యరావు తన సర్వీసులో కొన్ని వేల సర్జరీలు చేశారు. క్లిష్ట, సంక్లిష్టతరమైన సర్జరీలను అవలీలగా విజయవంతంగా పూర్తి చేయడంలోఆయన అందవేసిన చేయి. సర్జీలలో ఆయన ఉన్నారంటే రోగుల బంధువులకు ఒక భరోసా, నమ్మకం ఉండేది. ఎలాగైనా సరే సారూ... రోగిని బతికిస్తారని, ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేస్తారని విశ్వసించేవారు. సంతానలేమి సమస్యలతో బాధపడే దంపతులకు మెరుగైన వైద్యం, కావాల్సిన మెడిసిన్ ఇచ్చి సంతాన సాఫల్యానికి విశేష సేవలు అందజేసేవారు. చాలా మంది తమ పిల్లలకు డాక్టరు గారి పేరు వచ్చేలా పెట్టుకున్నారంటే ఆయన చేసిన సేవలు ఎలాంటివో అర్థం చేసుకోవచ్చు. సంతానలేమి సమస్యలతో బాధపడేవారికి మెరుగైన వైద్యం అందజేశారు.

**యూనియన్లలో అనేక పదవులు వరించాయి...**

ఒకవైపు పేదలకు నాణ్యమైన ప్రభుత్వ వైద్యసేవలను అందిస్తూనే మరోవైపు ప్రభుత్వ వైద్య ఉద్యోగులకు సంబంధించిన అనేక యూనియన్లలో ఉంటూ సమస్యలపై పోరాడేవారు. గైనకాలజిస్టు విభాగానికి సంబంధించిన యూనియన్‌లో ఆయన 12 సంవత్సరాలు జిల్లా అధ్యక్షులుగా పని చేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా 2017-18 సంవత్సరంలో రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఎపిజిడిఎలో రెండు సంవత్సరాలు జిల్లా నాయకునిగా పని చేశారు. కర్నూలు పూర్వ వైద్య విద్యార్థుల సంఘం కార్యదర్శిగా అనేక సంవత్సరాలు పని చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు(ఫైనాన్స్ కమిటీ)గా కూడా పని చేశారు.



ప్రిన్సిపాల్ మాణిక్యరావును అభినందిస్తున్న ఉద్యోగులు

**అనేక ప్రశంసాపత్రాలు, అవార్డులు ఆయన సొంతం...**

ప్రిన్సిపాల్ ఎస్.మాణిక్యరావు చేసిన అనేక సేవలకు ఆయన సర్వీసులో అనేక ప్రశంసాపత్రాలు, అవార్డులు ఆయన్ను వరించాయి. కలెక్టరు చేతులమీదుగా ఉత్తమ వైద్య అధికారిగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. జిల్లా స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను, అందర్జాతీయ స్థాయిలోనూ ఆయన అనేక అవార్డులు పొందారు. ఆయన చేసిన ఎన్నో పరిశోధనలకు గాను అవార్డులు లభించాయి. నిత్య విద్యార్థిగా ఉంటూ అనేక కొత్త విషయాలను తెలుసుకుంటూ వైద్య విద్యార్థులకు అమూల్యమైన వైద్య బోధనను అందజేసేవారు. నిత్యమూ సరికొత్త విషయాలను తెలుసుకుంటూ వైద్య రంగంలో వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసేవారు.

**అభివృద్ధి బాటలో అనంత వైద్య కళాశాల**

2023 సంవత్సరం సెప్టెంబరు నెల 29వ తేదీన అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు దినదినాభివృద్ధి చెందుతూ వస్తోంది. ప్రస్తుతం వైద్య కళాశాలలో 200 ఎంబిబిఎస్ సీట్లు, 112 పీజీ సీట్లకు చేరాయి. మెడికల్ కమిషన్‌లో మాట్లాడుతూ జిల్లాకు అవసరమైన ఎంబిబిఎస్, పీజీ సీట్ల పెరుగుదలకు అనేక చర్యలు చేపడుతున్నారు. కోల్పోయిన ఎంబిబిఎస్, పీజీ సీట్లను కూడా కళాశాలకు తీసుకురావడం పట్ల ఆయన అహర్నిషలు పని చేశారు. 104 ఉన్న పీజీ సీట్లు 112కు చేరడం పట్ల ప్రిన్సిపాల్ మాణిక్యరావు కృషి మరువలేనిది.

అనంతపురం వైద్య కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టారు. తరగతి గదుల అభివృద్ధితో పాటు, గర్ల్స్ హాస్టల్ చుట్టూ రక్షణ కవచంలా ప్రహరీ గోడ నిర్మాణం, గదుల ఆధునీకరణ, ఉత్తమ విద్యా బోధన, నిరంతర పర్యవేక్షణతో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నారు. బాయ్స్, గర్ల్స్ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టారు. అక్కడ ఫ్యాన్లు, బెడ్స్, లైట్లు, నాణ్యమైన భోజనం, విద్యార్థుల రక్షణపై దృష్టి పెట్టి వాటిని ఏర్పాటు చేశారు. శానిటేషన్ వ్యవస్థను మెరుగుపరిచారు. గర్ల్స్ హాస్టల్‌లో అనేక సుదుపాయాలను కల్పించారు. ముఖ్యంగా హాస్టల్ గదుల చుట్టూ రక్షణ కోసం ప్రహరీ గోడను నిర్మించారు. సెక్యూరిటీ వ్యవస్థను బలోపేతం చేశారు. స్థలాభావం తక్కువగా ఉన్న ఈ కళాశాలలో విద్యార్థుల కోసం టెన్నిస్, బాడ్మింటన్ కోర్టును ఏర్పాటు చేశారు. ఉమెన్స్ హాస్టల్‌లో నూతన షటిల్ కోర్టును ప్రారంభించారు. బాయ్స్ హాస్టల్ వద్ద నూతనంగా క్రికెట్ కోర్టును అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేశారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లోను, ఉద్యోగుల్లోనూ మానసిక ఉల్లాసం, మానసిక దృఢత్వం పెంపొందించేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. ముఖ్యంగా కాన్ఫరెన్స్ హాల్‌ను, సెమినార్ హాల్‌ను ఆధునీకరించారు. అనంతపురం సర్వజన వైద్యశాలతో పాటు సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రిలోని సమస్యలను తెలుసుకుంటూ వైద్యుల అవసరాలను తీరుస్తూ పేదలకు నాణ్యమైన ప్రభుత్వ వైద్యంను అందించడంలో ఆయన విశేష కృషిని చేస్తున్నారు. గైనిక్ విభాగంలో కోతకు గురైన 2 సీట్లను తిరిగి సంపాదించారు. వైద్య విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ... పని చేస్తున్న సిబ్బందిని ఉత్తేజ పరుస్తూ అందరితో స్నేహభావంతో ఉంటూ అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు.



క్రికెట్ కోర్టును ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ మాణిక్యరావు

02ATP02_02ATP02.qxd 02-06-2024 PM 10:33 Page 1



## మల్లికార్జునకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బిజేపి చంద్రశేఖర్

**మడకశిర జూన్ 02 ప్రభాతవార్త**



మల్లికార్జునను సన్మానిస్తున్న బిజేపి నాయకులు

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు విశ్రాంత ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మల్లికార్జునకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిజేపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ చంద్రశేఖర్. మల్లికార్జున పుట్టినరోజు సందర్బంగా ఆదివారం వారి స్వగృహంలో మల్లికార్జునకు బిజేపి చంద్రశేఖర్ మరియు కిసాన్ మోర్చా మడకశిర అసెంబ్లీ ఇంఛార్జ్ డాక్టర్ కెఆర్‌వి గుప్తా శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోలీసులతో సహకరించండి

**- కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు**

**శెట్టూరు, జూన్ 2 ప్రభాతవార్త**



రాజకీయ నాయకులతో మాట్లాడుతున్న డిఎస్పీ, ఎస్సైలు

అందరూ సంయమనంతో ఉంటూ పోలీసులతో సహకరించాలని కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. శెట్టూరు పోలీస్‌స్టేషన్‌లో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఆయన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నినకల నిబంధనలు పాటించాలని కోరారు. ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలియజేశారు. జిల్లా అంతటా 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నాయన్నారు. ఎక్కడా విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదన్నారు. పోలీసుల ముందస్తు అనుమతి లేనిదే ఎలాంటి ర్యాలీలు సమావేశాలు నిర్వహించరాదన్నారు. బాణసంచా కాల్చడం నిషేధమన్నారు. ఎన్నికల ఫలితాలు అనంతరం గెలిచిన వారు కానీ, ఓడిన వారు కానీ కవ్వింపు చర్యలకు, రెచ్చగొట్టడాలకు ప్లాపడరాదన్నారు. కౌంటింగ్ సందర్భంగా గొడవలు పడితే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమైన ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. సోషల్ మీడియాలో నిక్షిప్తమై ఉంటాయని, తదనుగుణంగా చర్యలకు ఉపక్రమిస్తామన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో శెట్టూరు ఎస్సై రాంభూపాల్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## అలరించిన విద్యార్థుల నృత్య ప్రదర్శన



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

**పుట్టపర్తి రూరల్ జూన్ 02 ప్రభాతవార్త**

పుట్టపర్తి పర్తియాత్రలో భాగంగా పుట్టపర్తి ప్రశాంతినిలయానికి విచ్చేసిన తమిళనాడు భక్తుల రెండవ రోజు కార్యక్రమాలు ప్రశాంతినిలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా తమిళనాడులోని కడలూరు మరియు విల్లుపురం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సేవాసంస్థల ద్వారా చేపడుతున్న సేవాకార్యక్రమాలను గురించి వివరించారు. అనంతరం పుదుచ్చేరికి చెందిన బాలవికాస్ విద్యార్థులు నవవిధ భక్తి అనే 9 భక్తి రూపాలపై అందమైన నేపథ్య ప్రదర్శనను ప్రదర్శించారు. అనంతరం చిదంబరం బాలురు ప్రేమ ఏకత్వ దైవత్వ అనే నృత్య ప్రదర్శించిన నృత్య ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్లుకుంది. అనరం సాయి భక్తి గీతాలను ఆలపించారు. ఈ సందర్బంగా ట్రస్ట్ వర్గాలు విద్యార్థులకు నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది తమిళ భక్తులతో పాటు బాలవికాస్ చిన్నారు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## దశభుజ గణపతికి ప్రత్యేక పూజలు

**రాయదుర్గం, జూన్ 02 ప్రభాతవార్త**



ప్రత్యేక అలంకరణలో ఉన్న దశభుజ గణపతి

పట్టణంలోని కోట ప్రాంతంలో ఉన్న శ్రీ దశభుజ గణపతికి ఆదివారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా స్వామివారికి ఉదయాన్నే సుప్రభాతసేవ, గంగపూజ, పంచామృతాబిషేకం, వస్త్రఅలంకరణ, పుష్పఅలంకరణ, ఆకుపూజ, నైవేద్యం, మహా మంగళహారతి, తీర్థప్రసాదా పూజలు చేపట్టారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణంతో పాటు కర్ణాటకలోని బెంగళూరు, చెల్లికెర, బళ్లారి, చిత్రదుర్గం, ఆంధ్రలోని కళ్యాణదుర్గం, అనంతపురం తదితర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**గుమ్మఘట్ట, జూన్ 02 ప్రభాతవార్త**



పాలయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న మెట్టు యశోదమ్మ

మండల పరిధిలోని గలగల పంచాయితీలో ఉన్న పైదొడ్డి గ్రామానికి చెందిన నక్కలయ్య గారి పాలయ్య విద్యుత్ షాక్‌తో ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తలుసుకున్న రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సతీమణి మెట్టు యశోదమ్మ పాలయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ధైర్యంగా ఉండాలని మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుంది

**-మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండమల తిప్పేస్వామి**

**అమరాపురం, జూన్ 2 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త అల్లాబకాష్ (47) గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి హాజరై ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మీ కుటుంబానికి పార్టీ ఎల్లవెళలా అండగా వుంటుందని ధైర్యంగా వుండాలని కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి నరసింహమూర్తి, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, మండల కన్వీనర్ గణేష్, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, మాజీ సర్పంచు విశ్వేశ్వర, మంజునాథ్, బంగారుపాళెం తిప్పేస్వామి, చెన్నప్ప, చంద్రప్ప, రఘు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి ఉరవకొండ ప్రాంతంలో దంచికొట్టిన వర్షం..!

**-ఉరవకొండలో 52.6 మిల్లీ మీటర్ల వర్షం నమోదు**
**-పొంగిన వాగులు, వంకలు, నిండిన చెరువులు, కుంటలు**
**-లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లల్లోకి చెరిన వర్షపు నీరు**



ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వంక, మరువ పారుతున్న బూదగవి చెరువు

**ఉరవకొండ, జూన్ 2 ప్రభాతవార్త**

శనివారం అర్ధరాత్రి సమయంలో ఉరవకొండ ప్రాంతంలో వర్షం దంచికొట్టింది. రాత్రి 12 గంటల ప్రాంతం నుండి 1 గంట వరకు ఏకధాటిగా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురవడంతో 52.6 మిల్లీ మీటర్లుగా నమోదైంది. దీంతో పట్టణంలోని స్థానిక క్లాక్‌టవర్ కూడళిలోని కూరగాయల వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న తడికెల షెడ్డు కుప్పకూలిపోయింది. ప్రైవేటు బస్టాండ్‌లోని లోతట్టు ప్రాంతంలో భారీగా వర్షపునీరు చేరగా ఆ ప్రాంతం చెరువును తలపిస్తోంది. పట్టణంలోని తోతట్టు కాలనీల్లో వర్షపునీరు వెళ్లే మార్గంలేక రోడ్లపైనే దర ్శనమివవ్వగా పలు ఇళ్లల్లోకి కూడా నీరు చేరి ప్రజలు రాత్రంతా జాగరణ చేయాల్సి వచ్చింది. బూదగవి చెరువు పూర్తీగా నిండిపోయి మరువ పారగా పాల్తూరు వంక ఉద్ధృతంగా ప్రవహించింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఋతుపవనాలు ఇంకా రాష్ట్రంలోకి ప్రవేశించకుండానే భారీ వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే రైతులకు రాయితీతో వేరుశెనగ విత్తనాన్ని పంపిణీ చేయడంతో విత్తు పనులు ఊపందుకున్నాయి. ప్రభుత్వం వేరుశెనగతోపాటు కంది విత్తనాలు ఇస్తే సకాలంలో పంట పెట్టుకోవడానికి వీలుంటుందని రైతులు కోరుతున్నారు. అధికారులు జూన్ 15 నుంచి జూలై 15 మధ్య వేరుశెనగ ఇతరత్రా పంటలు పెట్టుకుంటే మంచి దిగుబడులు వస్తాయని రైతులకు సూచిస్తున్నారు. కాగా ఆదివారం ఎండ తీవ్రత పెరిగడంతోపాటు ఉక్కపోత కూడా అధికంగా ఉండటంతో రాత్రికి తప్పక వర్షం కురుస్తుందని పలువురు అంచనాలు వేశారు.

## శ్రీవారి భక్తులకు అన్నదానం

**-సామ్రాజ్యలక్ష్మి, కేశవనాయుడు దంపతుల సేవ**



పెన్నహోబిళంలో భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూన్ 2 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో వందలాది మంది భక్తులకు ఆదివారం మండల పరిధిలోని రాకెట్ల గ్రామానికి చెందిన దివంగత డాక్టర్ ముత్తలూరు ఓబన్న కుమార్తె, అల్లుడు సామ్రాజ్యలక్ష్మి కేశవనాయుడు దంపతులు అన్నదానం నిర్వహించారు. తొలుత ప్రధానాలయంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన సత్రంలో దివంగత డాక్టర్ ముత్తలూరు ఓబన్న సోదరుడు, ఆలయ ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్ భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్బంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి కూడా అన్నదాన దాతలు విలువైన మందులను సరఫరా చేసిన విషయం తెలిసిందే.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**ఉరవకొండ, జూన్ 2 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పుల్లన్న

శనివారం సాయంత్రం వజ్రకరూరు మండలం ధర్మపురి గ్రామంవద్ద ఆటో బోల్తాపడిన ఘటనలో తీవ్రంగా గాయపడిన పామిడి మండలం రామగిరి గ్రామానికి చెందిన పుల్లన్న (55) అనే వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విపడనకల్లు మండలంలోని వేల్పుమడుగు గ్రామంలో తమ కుమార్తె వద్దకు భార్య శివమ్మతో కలిసి వెళ్లి అక్కడి నుండి రెండు దూడలను ఆటోలో రామగిరికి తరలిస్తుండగా ఆటో బోల్తాపడింది. ప్రమాదంలో పుల్లన్న తీవ్రంగా గాయపడగా భార్య శివమ్మకు స్వల్పగాయాలయ్యాయి. ఇరువురిని 108లో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం పుల్లన్న పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హెచ్‌పీ పెట్రోల్ పంపు యాజమాన్యంపై చర్యలు తీసుకోండి

**ఉరవకొండ, జూన్ 2 ప్రభాతవార్త**



వాటర్ బాటిల్‌లో పెట్రోల్ పోస్తున్న దృశ్యం

ఎన్నికల కమీషన్ నిబంధనలను ఉల్లంఘించి పెట్రోల్‌ను బాటిళ్లలో పోస్తూ విక్రయాలు జరుపుతున్న పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌వద్దగల హెచ్‌పీ పెట్రోల్ బంకు యాజమాన్యంపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని భారత చైతన్య యువజన పార్టీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి బి.పవన్‌కుమార్ కోరారు. ఆదివారం ఈ మేరకు జాయింట్ కలెక్టర్, అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్‌ను కలిసి రాతమూలకంగా పిర్యాదుచేసి బాటిళ్లలో పెట్రోల్ పోస్తున్న వీడియోలను అందించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల కమీషన్ పెట్రోల్ విక్రయాలపై నిబంధనలు పెట్టిందని దాన్ని యాజమాన్యం విస్మరించి యధేచ్ఛగా వాటర్ బాటిళ్లలో పెట్రోల్ విక్రయాలు కొనసాగిస్తోందని ఈ విషయాన్ని పెట్రోల్ బంకులోని సీసీ కెమెరాల్లోనూ స్పష్టంగా నమోదు అయ్యాయని వాటిని కూడా పరిశీలించాలని జేసీను కోరినట్లు బి.పవన్‌కుమార్ తెలిపారు.

## నేడు లక్ష్మినరసింహస్వామి ఆలయంలో హుండీల లెక్కింపు

**-ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్**

**ఉరవకొండ, జూన్ 2 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలోని స్వామివారి శాశ్వత హుండీలను 3వ తేదీ సోమవారం (నేడు) జిల్లా దేవాదాయశాఖ అధికారి ఉత్తర్వుల మేరకు లెక్కించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయశాఖ బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారి సమక్షంలో హుండీలను తెరిచి లెక్కించడం జరుగుతుందని వివరించారు.

## రాజకీయ పార్టీలు సంయమనం పాటించాలి

**- కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు**



రాజకీయ నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం

**కంబదూరు, జూన్ 2 ప్రభాతవార్త**

రాజకీయ పార్టీల నాయకులందరూ సంయమనంతో ఉంటూ పోలీసులతో సహకరించాలని కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. కంబదూరు పోలీస్‌స్టేషన్‌లో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఆయన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎ న్నికల నిబంధనలు పాటించాలని కోరారు. ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలియజేశారు. జిల్లా అంతటా 144 సెక్షన్, 30 పోలీస్‌యాక్టులు అమలులో ఉన్నాయన్నారు. నలుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడరాదన్నారు. ఎక్కడా విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదన్నారు. పోలీసుల ముందస్తు అనుమతిలేనిదే ఎలాంటి ర్యాలీలు సమావేశాలు నిర్వహించరాదన్నారు. బాణాసంచా కాల్చడం నిషేదం అన్నారు. ఎన్నికల ఫలితాలు అనంతరం గెలిచిన వారు కానీ, ఓడిన వారు కానీ కవ్వింపు చర్యలకు, రెచ్చగొట్టడానికి పాల్పడరాదని వెల్లడించారు. కౌంటింగ్ సందర్భంగా గొడవలు పడితే రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమైన ప్రదేశాల్లో సిసికెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఇటువంటి ఘటనలకు పాల్పడినా సిసి కెమెరాల్లో నిక్షిప్తమై ఉంటాయని, తదనుగుణంగా చర్యలకు ఉపక్రమిస్తామన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు, గ్రూప్ అడ్మిన్‌లపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కంబదూరు ఎస్సై ఆంజినేయులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**- కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు**



మాట్లాడుతున్న పోలీసు అధికారులు

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 2 ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశాలతో కళ్యాణదుర్గం టౌన్, మండల పరిధిలోని అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులతో కళ్యాణదుర్గం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. సమావేశంలో కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటింగ్ రోజు రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు వారు ప ఆటించవలసిన విధి విధానములను గురించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. కళ్యాణదుర్గం డివిజన్‌లో 144 సెక్షన్, 30 పోలీస్‌యాక్ట్ అమలులో ఉన్నది, కావున ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా నాలుగవ తేదిన గ్రామంలో నలుగురు అంతకంటే ఎక్కువగా వ్యక్తులు గుమిగూడి ఉండరాదు, అట్లు ఉన్నట్లైతే వారిపైన చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జూన్ 4వ తేది కౌంటింగ్ ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదు. సభలు, సమావేశాలు నిర్వహించరాదు. వీటితోపాటు పలు సూచనలు సలహాలు అందించారు. కాబట్టి ర ఆజకీయ నాయకులు గ్రామస్థాయి లీడర్లు ప్రజలు ఎన్నికల కౌంటింగ్ రోజు కానీ కౌంటింగ్ తర్వాత కానీ ఎటువంటి అల్లర్లకు, గలాటాలకు పాల్పడకుండా శాంతియుతంగా ఉంటూ పోలీసులకు సహకరించవలెనని కోరారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రత్యేక పూజలు

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 2 ప్రభాతవార్త**



స్వామిని దర్శించుకుని బయటికి వస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావాలని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కళ్యాణదుర్గం నియోజక వర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలవాలని అనంతపురం పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకుని మొక్కుకున్నారు.

## ఆర్డిటి సెట్‌కు విద్యార్థిని ఎంపిక

**శెట్టూరు, జూన్ 2 ప్రభాతవార్త**



అపర్ణ

శెట్టూరు మండలం అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన అనితమ్మ లేట్ ఆంజినేయులు కుమార్తె అపర్ణ, చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయి అవ్వతాతలు గంగవ్వ, రామప్పల సమక్షంలో పెంపకంతో అంబేద్కర్ నగర్ పాఠశాలలో చదివిస్తూ నాలుగవ తరగతిలో కురుగుంట గురుకుల పాఠశాలకు ఎంపిక కావడం, 10లో 579 మార్కులతో పాఠశాలలో ద్వితీయ స్థానం పొంది, ఈ మధ్యనే జరిగిన ఆర్డిటి సెట్‌కు ఎంపిక కావడం పట్ల అంబేద్కర్ నగర్ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## వ్యక్తిపై కేసు నమోదు

**డి.హీరేహాళ్, జూన్ 02 ప్రభాతవార్త**

డి.హీరేహాళ్ మండల పరిధిలోని కల్యం గ్రామంలో గత నెల 31వ తేదీన సాయంత్రం బోయ గిడ్డ ఈరన్న వేట కొడవలి పట్టుకొని గ్రామంలో తిరిగి గ్రామస్థులను భయభ్రాంతులకు గురిచేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గ్రామంలో వేట కొడవలితో గ్రామస్థులకు భయభ్రాంతులకు గురిచేసిన ఈరన్నను శనివారం అరెస్టుచేసి అతని వద్ద నుండి వేట కొడవలిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**అగళి, జూన్ 2 ప్రభాతవార్త**

మండలంలోని ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వీరేష్ హెచ్చరించారు. ఎస్‌పి ఆదేశాల మేరకు పోలింగ్ అయిన తర్వాత ప్రతిరోజు పోలీసులు పల్లెల్లో పర్యటించి 144 సెక్షన్, 30 పోలీసుయాక్టు గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. నలుగురికి మించి గుమిగూడి మాట్లాడరాదని తెలిపారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, పోలీసుల అనుమతి లేకుండా నిర్వహించ రాదని తెలిపారు. ప్రజలు గెలుపోటములను సమానంగా స్వీకరించి గ్రామాల్లో అన్నదమ్ముల్లా మెలగాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్ఐ వీరేష్, ఎఎస్‌లు శ్రీరాములు, బషీర్ తెలిపారు. నిబంధనలను ఉల్లంగించి పోలీసు కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశంన చేసుకోకుండా ప్రజలు అప్రమత్తంగా ప్రశాంతంగా మెలగాలన్నారు. అన్ని విషయాలను పోలీసులకు సహకరించాలని కోరారు.

## గమ్యస్థానం చేరేంత వరకు రైల్వే ప్రయాణికులు జాగ్రత్తలు పాటించాలి

**- ఆర్‌పిఎఫ్ సిఐ బోయ కుమార్ ప్రయాణికులకు సూచన**

**ధర్మవరం రూరల్, జూన్ 2 ప్రభాతవార్త**



ఆర్‌పిఎఫ్ సిఐ బోయ కుమార్

రైల్వే ప్రయాణికులు తమ గమ్య స్థానముకు చేరేంత వరకు తగిన జాగ్రత్తలను పాటించాలని రైల్వే ఆర్‌పిఎఫ్ సిఐ బోయకుమార్ పేర్కొన్నారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. రైలులో ప్రయాణం చేసేటప్పుడు తమ దగ్గర గల విలువైన వస్తువులు, నగలు, సెల్‌ఫోన్, ల్యాప్‌ట్యాప్‌లపై దృష్టి పెట్టి తరచూ వాటిని గమనిస్తూ ఉండాలని రైలులో బాత్‌రూంకి వెళ్లేటప్పుడు తమ విలువైన వస్తువులను మీ బందువులకు అప్పగించి వెళ్లాల్సి ఉంటుందని రైలులో పరిచయమైన వారందరూ మంచివారు కాదని, తెలివైన దొంగలు కూడా ఉ ంటారని అలాంటి వారిని గమనించాలని అంతేకాకుండా అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని, వారు ఇచ్చే తినుబండారాలు కూడా తీసుకోరాదని ఆయన తెలిపారు. అలాగే తీసుకున్నట్లైతే మత్తుగా పడిపోయిన తర్వాత తమ దగ్గర ఉన్న వస్తువులన్నీ కూడా దొంగలించబడతాయని రైలు ప్రయాణంలో తమ పక్కన ఉండేవారు కావచ్చు లేదా ఇతరత్రా వాళ్లు ప్రయాణికుల్ని మాటలలో పడేలా ఆకర్షించబడతారని అటువంటి వాటికి ప్రయాణికులు దూరంగా ఉండాలని దొంగలు అనేక రకాలుగా ఉంటారని, దొంగతనం చేయడానికి సులభమైన వాటిని దొంగలు ఎంచుకుంటారని అంతేకాకుండా రైలు ఏ ప్రాంతంలోనైనా నిలబడినప్పుడు ఫుడ్, వాటర్ బాటిల్ తెచ్చుకోవడానికి దిగేముందు, ఆలోచించి తమవస్తువుల దగ్గర తమ బంధువుల్ని పెట్టి రావాలని ప్రతి సమయంలో ప్రయాణికులకు సంబంధించినటువంటి వస్తువులను జాగ్రత్తగా తమ వద్దే ఉంచుకుంటూ అప్పుడప్పుడు, ఆ వస్తువులను గమనిస్తూ ఉండాలనిని హెచ్చరించారు. రైళ్లలో ప్రయాణికులు సుఖవంతమైన ప్రయాణం చేయాలంటే ప్రతి విషయం క్షుణ్ణంగా జాగ్రత్తగా పరిశీలించుకుంటూ దృష్టి పెట్టుకుంటూ, ప్రయాణించినప్పుడే సుఖవంతమైన ప్రయాణం రైళ్లలో మాత్రమే సాధ్యమవుతుందని ప్రయాణికులపై విషయాలు గమనించి రైల్వే అధికారులతో సహకరించాలని ఆయన తెలిపారు.

## ఓట్ల లెక్కింపు పై ఆర్డీఓ కార్యలయంలో సమావేశం

**పుట్టపర్తి రూరల్ జూన్ 01 ప్రభాతవార్త**

పుట్టపర్తి ఆర్డీఓ కార్యలయంలో సోమవారం ఓట్ల లెక్కింపు కార్యక్రమం పై ఎమ్మెల్యే అభ్యర్థులకు ఏజెంట్లకు సమావేశం నిర్వహించానున్నామని కావున ఈ కార్యక్రమానికి హాజరుకావాలని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ ఒక ప్రకటనలో తెలియజేశారు. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి అభ్యర్థులు ఏజెంట్లు పలు సూచనలు చేయనున్నట్లు 3-6-24 ఉదయం ఎనిమిది గంటలకు ఆర్డీఓ కార్యలయం నందు సమావేశం నిర్వహిస్తున్నామని హాజరుకావాలని కొరారు. నియోజకవర్గంలోని అభ్యర్థులు జనరల్ ఏజెంట్లు తహసిల్దార్‌లు ఈ సమావేశం హాజరుకావాలని కొరారు.

## రోడ్డు ప్రమాదం పై కేసు నమోదు చేయండి

**పుట్టపర్తి రూరల్ జూన్ 02 ప్రభాతవార్త**

పుట్టపర్తి మండల పరిధిలోని మరెమ్మ కనుమ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న కారు యజమానిపై కేసు నమోదు చేయాలని పెడపల్లి గ్రామానికి చెందిన రియల్టర్ శ్రీనివాసనాయ్ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు. తన చెల్లెల కుమార్తె కుమారుడు బైక్ పై పెడపల్లి గ్రామానికి వస్తుండగా గోరంట్ల వైపు నుండి ఎదురుగా వచ్చిన కారు ద్విచక్ర వాహనంలో వెళ్తున్న రమ్యకృష్ణ ఆమె భర్త దేవేంద్రనాయ్‌ను బలంగా ఢీ కొనడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. వెనుక వస్తున్న మేము గమనించి వెంటనే హూటాహూటిన పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన వైద్యం కొసం అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రికి తరలించాము. వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని శ్రీనివాస్ నాయక్ ఫిర్యాదు చేశారు. రోడ్డు ప్రమాదానికి కారకులైన వ్యక్తి పైన చర్యలు తీసుకొవాలని పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## ఎన్నికల ఏజెంట్లకు కౌంటింగ్‌పై అవగాహన

**అమరాపురం, జూన్ 2 ప్రభాతవార్త**

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఈ నెల 4వతేదీన మంగళవారం జరుగుతున్న దృష్ట్యా అఖిలపక్ష పార్టీల ఎన్నికల ఏజెంట్లకు పాటించాల్సిన నియమ నిబంధనలపై అమరాపురం ఎస్ఐ జనార్ధన్‌నాయుడు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా స్థానిక పోలీసు స్టేషన్‌లో వైసిపి, తెలుగుదేశం పార్టీలకు సంబంధించిన ఎన్నికల ఏజెంట్లకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా సోమవారం సాయంత్రం హిందూపురం చేరుకోవడంతో పాటు మంగళవారం తెల్లవారుజామున 6 గంటలకు కౌంటింగ్ కేంద్రానికి తరలివెళ్లాలని ముఖ్యంగా మద్యం సేవించడం వంటి దురలవాట్లు వుండరాదని అదేవిధంగా సెల్‌ఫోన్లు కూడా తీసుకెళ్లకూడదని సూచించారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మద్యం షాపులు కూడా నేటి నుండి 5వతేదీ వరకు మూసి వేయడంతో పాటు ఎక్కడ కూడా పెట్రోల్ బంకుల్లో బాటిళ్లకు పెట్రోల్ పట్టరాదని సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. స్థానికంగా వున్న ఆయా పార్టీల ముఖ్యనాయకులు, కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీలను చేయకూడదన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని, నిర్వహిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జెడ్‌పిటిసి, స్వారక్క నరసింహమూర్తి, మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, రంజిత్‌కుమార్, జెసిఎస్ కన్వీనర్లు ఉప్పార్లపల్లి శివన్న, నటరాజులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ గణేష్, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, ఎస్‌సి సెల్ నియోజకర్గం అధ్యక్షులు జయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామప్ప, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, తెలుగు ఉపాధ్యక్షులు రఘు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రేత అరెస్ట్



నిందితున్ని అరెస్ట్ చేసిన దృశ్యం

**గుత్తి, జూన్ 2 ప్రభాతవార్త**

గుత్తిఆర్ఎస్‌లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నరేష్ అనే నిందితున్ని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నబీరసూల్ తెలిపారు. మండలంలోని రజాపురం గ్రామానికి చెందిన ఇతను ఓ లాడ్జి వెనుక కూల్‌డ్రింక్‌షాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి అతని వద్ద నుండి 14 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిందితున్ని అరెస్ట్ చేశామన్నారు. కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్‌కు ఆదేశించారన్నారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్‌స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

**గుత్తి, జూన్ 2 ప్రభాతవార్త**




మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఉష

స్థానిక మోడల్‌స్కూల్‌లో 7,8,9 తరగతుల్లో ఖాళీగా వున్న సీట్ల భర్తీకై దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ ఉష తెలిపారు. 7,8,9 తరగతుల్లో రెండు సీట్ల చొప్పున ఖాళీగా వున్నాయన్నారు. ఈ సీట్లను రూల్స్ అండ్ రిజర్వేషన్ రోస్టర్ పద్దతిలో భర్తీ చేయనున్నామన్నారు. ఈ నెల 5 నుండి 25వతేదీ వరకు ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తులు తమ పాఠశాలలో అందచేస్తామన్నారు. 29న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ఆమె వివరించారు.

## తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు

### - రాప్తాడు మహిళా నేతలతో మాజీ మంత్రి పరిటాల సునీత



మహిళా నేతలతో మాజీ మంత్రి పరిటాల సునీత



మహిళలను సన్మానిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల జ్ఞాన

అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో

వైసీపీ అధికారంలోకి వచ్చినపన్పటి నుంచి ప్రభుత్వ వైఫ ల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిన రాప్తాడు నియో జకవర్గ మహిళా నేతల సేవలు వెల కట్టలేనివని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలతో ఆమె అనంతపురంలో తన క్యాంపు కార్యాలయ ంలో సమావేశం అయ్యారు. టిడిపి అధినేత చంద్రబాబు ఆధ్వ ర్యంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురా వాలన్న లక్ష్యంగా వారు ఎంతో కృషి చేశారని సునీత అన్నారు. ఓవైపు ప్రభు త్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడమే కాకుండా టిడిపి ప్రకటి ంచిన మేనిఫెస్టోను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారన్నారు. ఈ పథకాలు ఇంత ప్రాచుర్యంలోకి రావడానికి ప్రధానమైన కారణం మహిళేనని పరిటాల సునీత అభిప్రాయపడ్డారు. ప్రజలను చైతన్యం చేయడమే కాకుండా తెలుగుదేశం పార్టీకి భారీ మెజార్టీ వచ్చే దిశగా పురుషులతో సమానంగా వీరు పని చేశారని కొనియాడారు. తన నివాసంలో మహిళ లందరినీ ఘన ంగా సత్కరించారు. ము ందుగా పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన చేతుల మీదుగా పసుపు కుంకుమ అందజేశారు. అనంతరం వారికి శాలువాలు కప్పి సునిత ఘనంగా సన్మానం చేశారు. మహాశక్తి కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నేతలు మాట్లా డుతూ.. పరిటాల సునీత సహకారంతోనే తాము ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశామ న్నారు. ఈ కార్యక్రమంలో మహిళల తోపాటు, మండల టిడిపి కన్వీనర్లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతున్న దృశ్యం



హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 2 ప్రభాతవార్త

ఎన్నికల కౌంటింగ్ పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని, అధికారులంతా అత్యంత జాగ్రత్తగా వుండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. ఆదివారం అనంతపురం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రిటర్నింగ్ అధికారులతో సాధారణ ఎన్నికల కౌంటింగ్ పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల్లో ప్రతి చిన్నపాటి పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారులు అంతా అత్యంత జాగ్రత్తగా వుండా లన్నారు. సమయానికి అన్ని పనులు జరిగేలా చేసుకోవాలని, కౌంటి ంగ్ కేంద్రాల్లో రౌండ్ల వారిగా ఓట్ల లెక్కింపు ఫలితాల ప్రకటనలో రాష్ట్ర యావరే జ్ ముందుండాలన్నారు. కౌంటింగ్ తరువాత చేయాల్సి న ప్రక్రియలు అన్ని ంటిలో కూడా ముందుగానే పనులు పూర్తి చేసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలు రిటర్ని ంగ్ అధికారుల స్వాధీనంలో వుండాలని, ఏజెంట్లు మొద టిసారి తప్పుగా ప్రవర్తిస్తే, వాయిస్ రైజ్ చేసినా ఎలాంటి మొహ మాటాలకు పోకండా నిర్ధాక్షిణ్యంగా వ్యవహరించాలని, అలాంటి వారిని బయటకు పంపి ంచాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు ఎలాంటి పెన్, పేపర్ తీసుకు రాకూడదని, వాటిని కౌంటింగ్ కేంద్రాల్లో అందించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో అత్య వసర, ఫైర్ ఎగ్జిట్ ప్రణాళి కలను సిద్ధం చేయాలన్నారు. మండలాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి చర్యలు తీసుకున్నారు అనేది పరిశీలించి, గ్రామాల్లో పరిస్థితి ఎలా వుంది అనేది గంటకు ఒకసారి సమాచారం మండల కేంద్రానికి ఇవ్వాలని అక్కడి నుండి జిల్లా కేంద్రానికి సమాచారం అంది ంచాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారా అనేది తనిఖీ చేయాలని సూచించారు. ఏర్పాట్లన్నీ అత్యంత జాగ్రత్తగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, వి.శ్రీనివాసులురెడ్డి, వసతబాబు, వెన్నెల శ్రీను, జి.వెం కటేష్, శిరీష, పార్లమెంటరీ నియోజ కవర్గం ఏఆర్ఓ రమేష్‌రెడ్డి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, నోడల్ అధికారి సురేంద్ర, ఎన్ఐసి డిఐఒ రవిశంకర్, కలెక్టరేట్ ఏఒ అంజన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ చాటి భవిష్యత్‌కు బాటలు వేసేకోవాలి

### పురస్కారాల ప్రధానోత్సవంలో వక్తలు.



విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేస్తున్న దృశ్యం.



సమావేశంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్, రాజకీయ నాయకులు

అనంతపురం రూరల్,జూన్02ప్రభాతవార్త:

జిల్లాలోని వాల్మీకి బోయ సామాజికవర్గం విద్యార్థులు నిరంతరం శ్రమ,కఠోర దీక్షతో విద్యాబాహ్యం సాగిస్తూ ప్రతిభను చాటి భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకోవాలని జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ,మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు,టిడిపి ఎంపి అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణ పిలుపునిచ్చారు.ఆదివారం వాల్మీకి కళ్యాణమండపంలో ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్‌లో ప్రతిభతో ఉత్యుత్తమ మార్కులు సాధించిన 350 మంది వాల్మీకి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రామాయణ ఇతిహాసాన్ని భారత జాతికి అందించిన వాల్మీకి వారసులుగా చెప్పుకునే విద్య పట్ల ఆసక్తిని పెంచుకుని ఉన్నత విద్యావంతులుగా రాణించాలన్నారు.తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేరేలా పట్టుదల ఏకాగ్రతతో ఐఏఎస్,ఐపిఎస్,ఐఎఫ్ఎస్ ఉద్యోగాలు సాధించాలన్నారు.ప్రతిభకు కుటుంబ నేపథ్యం,ఆర్థిక,సామాజిక స్థితిగతులు ఎలాంటి అవరోధం కాదని, లక్ష్యసాధన,చిత్తశుద్ధితో ఉద్యోగాల్లో రాణించి తమవంతుగా వాల్మీకి జాతికి సేవలందించాలన్నారు.భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్నీ సేవా కార్యక్రమాలు చేపట్టేలా రూపకల్పన చేస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌సి. అక్కులప్ప,చైతన్యకుమార్, పవన్‌కు మార్,ఆదినారాయణ, వాణీదేవి,అంకె ముత్యాలు, ఈశ్వరయ్య, ఆనందరామ, భాగ్య రాజు,శీనా, దాదులూరయ్య,రామాంజి, రామాంజి నేయు లు,నాగరాజు, అక్కులప్ప,సంగప్ప, శంకర్, ఈశ్వరయ్య, రాజు,మంజు,ఓబుళపతి తదిత రులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ నేపథ్యంలో ఈ నెల 3, 4, తేదీల్లో జెఎన్‌టియు పరిసరాలలో ట్రాఫిక్ మళ్లింపు

### - సూచించిన ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించి పోలీసులతో సహకరించాలని విజ్ఞప్తి - జిల్లా ఎస్పీ గౌతమిశాలి

అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి

కౌంటింగ్ నేపథ్యంలో ఈ నెల 3, 4 తేదీలలో జెఎన్‌టియు పరిసరాలలో ట్రాఫిక్ మళ్లించామని జిల్లా ఎస్పీ గౌతమిశాలి పేర్కొన్నారు. సూచించిన ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించి పోలీసులతో సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ట్రాఫిక్ మళ్లింపు వివరాలను పరిశీలిస్తే.. థామస్ మన్రో సర్కిల్ నుంచి జెఎన్‌టియు రోడ్డుకు ఎడమవైపు ఉన్న ఫెర్రర్ నగర్ 9వ క్రాస్‌లో నివస్తున్న వారు శారద నగర్ 6 క్రాస్‌లు, ఎల్ఐసి కాలనీ 4వ క్రాస్‌లు, కె.మల్లప్ప కాలనీ 2వ క్రాస్, విద్యా నగర్ 2వ క్రాస్‌లలో నివసి స్తున్న ప్రజలు, సుశీల్‌రెడ్డి కాలనీవాసులు వారి వాహనాల రాకపోకలు జెఎన్‌టియు రోడ్డువైపు అనుమతి లేనందున ప్రత్యామ్నాయ మార్గమైన అనంతపురం-కదిరి రోడ్డు మీదుగా టౌన్‌లోకి వెళ్లాలి. థామస్ మన్రో సర్కిల్ నుంచి హిందూ శ్మశాన వాటిక దాటిన తరువాత జెఎన్‌టియు వరకు రోడ్డు కుడి వైపున ఉన్న ఎస్‌బిఐ కాలనీలోని 3వ క్రాస్‌ల వారు జేఎన్‌టియు రోడ్డు వైపుకు అనుమతి లేకుండా వారి రాకపోకలు ప్రత్యామ్నాయ మార్గమైన హౌసింగ్ బోర్డు నుంచి ఆర్టఇఒ ఆఫీసుకు వెళ్లు రోడ్డుమీద టౌన్ లోకి వెళ్లాలి. అనంతపురం పార్లమెంట్, జిల్లాలోని రాప్తాడు, అనంతపురం, శింగనమల, కళ్యాణదుర్గం, తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం నియోజ కవర్గాల నుంచి పో టీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్లు వారి వాహనములను జేఎన్‌టియు ప్రాంగణం దాటిన తర్వాత పక్కనే గల పాలిటెక్నిక్ కాలేజ్ గ్రౌండ్‌లో పార్క్ చేసుకోవాల్సి ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లో వారి వాహనా లను జేఎన్‌టియు కాలేజ్‌లోకి వెళ్లేందుకు అనుమతి లేదని సూచించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సంజయ్

శింగనమల, జూన్ 2 ప్రభాతవార్త

ఇంటర్మీడియెట్ 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 2023-24 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వాల్మీకి విద్యార్థులకు వాల్మీకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్మీకి ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవంలో శింగనమల మండలానికి చెందిన బాలకృష్ణ, విజయల కుమారుడు సంజయ్ ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. నేడు విద్యార్థులకు ఉన్న ఏకైక మార్గం చదువు. చదువుతోనే ఏదైనా సాధించ వచ్చని కావున ప్రతి వాల్మీకి బిడ్డ బాగా చదివి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, సమాజంలో వాల్మీకులను ఉత్తమ స్థానంలో ఉంచాలని విద్యార్థులకు తెలియజేస్తూ ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కుల పెద్దలు, వాల్మీకి ఉద్యోగ సంఘం నాయకుల, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలి

### - ఉల్లంఘిస్తే చర్యలు అనంతపురం రూరల్ డిఎస్పీ బివి.శివారెడ్డి



మాట్లాడుతున్న అనంతపురం రూరల్ డిఎస్పీ బివి.శివారెడ్డి

అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఆత్మకూరు మండలం ముదిగుబ్బలో ప్రజలతో మాట్లాడి ప్రశాతంగా ఉండాలని డిఎస్పీ బివి.శివారెడ్డి సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పా టించాలి, ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని అనంతపురం రూరల్ డిఎస్పీ బివి.శివారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ముది గుబ్బ ప్రజలతో మాట్లాడారు. కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలన్నారు. కౌంటింగ్ తర్వాత కూడా గెలుపోటముల ప్రభావం చూపకుండా ఉండాలన్నారు. 144 సెక్షన్, 30 పోలీస్‌యాక్టు కూడా అమలులో ఉ ంటుందన్నారు. కావున వీటిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌పై శిక్షణ



శిక్షణకు హాజరైన టిడిపి శ్రేణులు

శింగనమల, జూన్ 2 ప్రభాతవార్త

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఆదివారం కడప జిల్లా బివిఆర్ ఫంక్షన్ హాల్‌లో జోనల్-5 కోఆర్డినేటర్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరె డ్డి, నియోజ కవర్గ టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ శిక్షణ కొరకు 8 మందిని నియోజకవర్గం నుంచి పంపడం జరిగింది. ఈ సందర్భంగా అడ్వకెట్ విజయ్‌కుమార్, మనోహర్‌నాయుడు, 4వ తేదిన జరిగే పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ గురించి వారికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప, అనంతపురం, హిందూ పురం, నంద్యాల, కర్నూలు జిల్లాల నుంచి రావడం జరిగింది. శింగనమల నియోజకవర్గం నుంచి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల హనుమంతరెడ్డి, మాజీ జడ్పిటిసి శాలిని, చితంబర దొర, ఆలం నాగార్జున నాయుడు, చిదానందనాయుడు, నాగార్జున, మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడకండి

### - చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలని చూస్తే ఎవర్నీ వదలకండి - జిల్లా ఎస్పీ గౌతమిశాలి

అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి

శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడకుండా, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలని చూస్తే ఎవర్నీ వదల రాదని జిల్లా ఎస్పీ గౌతమిశాలి పేర్కొన్నారు. ఆదివారం జిల్లాలో బందోబస్తులో ఉన్న సిబ్బందితో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించి ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె తెలి యజేస్తూ జిల్లా కేంద్రంలోని కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు సిబ్బంది, తాడిపత్రి, ఇతర సమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో బందోబస్తు నిర్వహి స్తున్న సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల నిబంధనలు అనుసరించి ఉన్నతాధికారులు జారీ చేసిన ఆదేశాలు, ఉత్తర్వులు ప్రకారం నడుచుకోవాలన్నారు. జిల్లా అంతటా 144 సెక్షన్ అమల్లో ఉంటుం దని నలుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడరాదని, 30 పోలీస్‌యాక్టు అమల్లో ఉందన్నారు. కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం బాణసంచా నిల్వ ఉంచ డం, క్రయ విక్రయాలు చేయడం, కాల్చడం నిషేదమని సూచిం చారు. ఎన్నికలలో గెలుపోటములు సహజమని, ఓడిన వారి పట్ల కవ్వింపు చర్య లకు పాల్పడటం హేళన చేయడం, రెచ్చగొట్టడం చేయకుండా చూడాల న్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఎన్నికల నియమ నిబంధనలు పాటిం చాలని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సిసికెమెరాల నిఘా నీడలో సమస్యాత్మక గ్రామాలు, కాలనీలు - జిల్లా ఎస్పీ గౌతమిశాలి



కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ చేస్తున్న దృశ్యం

అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా యంత్రాంగం చొర వ.. జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశాలతో కౌంటింగ్‌ను దృష్టి లో ఉంచుకుని జిల్లా అంతటా 280 నూతన సిసి కెమెరాలు అర్చినట్లు పోలీసు లు తెలిపా రు. ఈ కెమెరాలను జిల్లా కేంద్రంలోని ఈసర్వేలెన్స్ సెంటర్‌కు అనుసంధానం చేసి సమస్యాత్మక గ్రామాలు, కాలనీ లలో ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందుకుంటూ ఘర్షణలు, అల్లర్లు మొగ్గదశలోనే తుంచేసేలా జిల్లా ఎస్పీ కార్యచరణ ప్రాణాలిక రూపొంది ంచినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన 280 కెమెరాలతోపాటు ఇది వరకే ఏర్పాటు చేసి వర్కింగ్‌లో ఉన్న మరో 450 కెమెరాలతో కూడా పర్యవేక్షిస్తున్నట్లు తెలియజేశారు.

## కౌంటింగ్ వేళ.. ఎలాంటి గొడవలు, అల్లర్లు జోళికెళ్లకండి

### - కేంద్ర సాయుధ బలగాలచే సమస్యాత్మక కాలనీల్లో టూ టౌన్ పోలీసుల ఫ్లాగ్‌మార్చ్, ప్రజలతో సమావేశం



కవాతు నిర్వహిస్తున్న దృశ్యం



ప్రజలతో మాట్లాడుతున్న పోలీసులు

అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి

కౌంటింగ్ వేళ.. అల్లర్లు, గొడవల జోలికెళ్లకుండా ప్రశాంతంగా ఉండాలని అనంతపురం టూటౌన్ సిఐ క్రాంతికుమార్ విజ్ఞప్తి చేశారు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నగరంలోని సమస్యాత్మక కాలనీలైన నాయక్‌నగర్, కృపానందనగర్‌లలో కవాతు కొనసాగింది. అనంతరం ఆయా కాలనీల ప్రజలతో మాట్లాడి కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని, కౌంటింగ్ తర్వాత కూడా గెలుపోటములు ప్రభావం చూపకుండా అందరూ ప్రశాంతంగా మెలగాలని సూచించారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై హై కోర్టు తీర్పు హర్షణీయం



నల్లపల్లి విజయభాస్కర్

అనంతపురం న్యూటౌన్, జూన్ 2 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్‌ల చెల్లుబాటుపై హై కోర్టు ఇచ్చిన తీర్పు పట్ల ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి ఉద్యోగి వినియోగించుకున్న పోస్టల్ బ్యాలెట్ చెల్లుబాటు అయ్యేలా ఎన్నికల సంఘం సూచించిన నియమావళిని హై కోర్టు సమర్ధించడం హర్షనీయమన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో చిన్న చిన్న పొరపాట్లు జరిగాయి అని ఓట్లను చెల్లనివ్వ కుండా కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నాలు చేయటం ర్యాంగ విరుద్దమ న్నారు. ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ చెల్లుబాటు విషయంలో ఎన్నికల సంఘం చేసిన సూచనలు రాజ్యాంగ బద్దంగా ఉన్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాట్లుకు ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్లు చాలా కీలకం కానున్నాయని నల్లపల్లి విజయభాస్కర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రాకేష్ వృద్ధాశ్రమంలో నిత్యావసర వస్తువుల వితరణ





నిత్యావసర సరుకులను అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 2 ప్రభాతవార్త

.ప్రగతి పథం యూత్ అసో షియేషన్, ఎస్సార్‌ఎడ్యుకేషన ల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక రాకేష్ వృద్ధాశ్రమంలో నిత్యా వసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జాతీయ యువజన అ వార్డు గ్రహీత, కేంద్ర ప్రభు త్వం మై గవర్నమెంట్ అంబాసి డర్ బిసాటి భరత్, అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్, బిజినెస్ మెన్ రఘు అరుణ్ ఐస్ క్రీమ్ డిస్ట్రిబ్యూటర్ రాఘవేంద్ర యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రగతి పథం యూత్ అసోషియేషన్ సాంకేతిక నిపుణులు డాక్టర్ గుజ్జల సిద్దు జన్మదినంను పుర స్కరించుకుని రాకేష్ వృద్ధాశ్రమంలో ఉన్నటువంటి అవ్వాతాతలకు నిత్య వసర వస్తువుల పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోషియేషన్ సభ్యులు కిరణ్‌సాయి, రాజ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థలో 19వ రోజు కార్యక్రమాలు



గ్రంథాలయంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 2 ప్రభాతవార్త

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 19వ రోజు ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు కొనసాగాయి. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యంలో ఉదయం 8 నుంచి 8:45వరకు యోగ, 8:45 నుంచి 9:30 వరకు డ్రాయింగ్ కాంపిటీషన్, 9:30 నుంచి 10:00 వరకు కథలు, పద్యాలు చెప్పడం, 10:00 నుంచి 10:10 వరకు విరామం, 10:10 నుంచి 11:15 వరకు కరాటే, 10:45 నుంచి 11:15 వరకు పుస్తక పఠనం, 11:15 నుంచి 11:45 డ్యాన్స్ రమేష్ అకాడమీ కార్యక్రమాలు నిర్వహించారు.

## అడవి జంతువుల దాడిలో గొర్రెలు మృతి

### - పులులు సంచరిస్తున్నాయనీ ఫిర్యాదు చేసినా పట్టించుకోని అటవీశాఖ అధికారులు
### - గొర్రెలు మృతి చెందడంతో గొర్రెల కాపరి కన్నీటి పర్యంతం - బాధిత గొర్రెల కాపరికి ప్రభుత్వం న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్



అడవి జంతువుల దాడిలో మృతి చెందిన 25 గొర్రెలు

నంబులపూలకుంట, జూన్ 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెలిచెలమల గ్రామ పంఛాయతీకి చెందిన సున్నపుగుట్టతండాలో రెడ్డెమ్మ, రవినాయక్ దంపుతలకు సంబంధించిన 25 గొర్రెల మందను అడవి జంతువులు తోడేళ్ళు, నక్కలు పీక కొరికి చంపేశాయని స్థానికులు తెలిపారు. బాధిత గొర్రెల కాపరి దంపుతుల వీటితోనే జీవనం సాగిస్తుండేవారని, ఈకపై జీవనం ఎలా సాగించాలని కన్నీమున్నీరయ్యారు. గత 6 నెలలకు ముందు పులులు సంచరిస్తున్నాయని అటవీశాఖ అధికారులకు తెలియజేసినా వారు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తు న్నారనీ ప్రజలు వాపోయారు. బాధిత గొర్రెలకాపరి దంపతులకు ప్రభుత్వం న్యాయం చేసి నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు తెలయజేశారు.

## గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు



గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన దృశ్యం

తాడిపత్రిరూరల్, జూన్ 2 ప్రభాతవార్త

మండలంలోని గంగాదేవి పల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీగంగాభవాని దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని బియ్యం బేడలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి కోళ్లు, పొట్టేళ్లను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయం పరిసరాలు కిక్కిరిసిపోయాయి. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు - ఎస్సై లింగన్న



ఎస్సై లింగన్న ఫైల్‌ఫోటో

నల్లచెరువు, జూన్ 2, ప్రభాతవార్త:

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని నల్లచెరువు ఎస్సై లింగన్న ఆదివారం మండల ప్రజలకు హెచ్చరించారు. జూన్ 6వ తేది వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, జూన్ 4న జరిగే ఎన్నికల కౌంటింగ్‌లో ఎవరూ ఎటువంటి అవాంఛనీయ సంఘటన లకు పాల్ప దరాదని, రోడ్లపైన గుంపులు గుంపు లుగా ఉండకూడదన్నారు. ఎన్నికల ఫలితాల రోజున ఎవరూ రోడ్డుపైన ర్యాలీలు చేయడం, బాణాసంచా పేల్చడం చేయరాదన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ఎవరైనా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## గెలుపోటములు సహజం - అందరూ సహకరించాలి - సిఐ రాజేంద్రనాథ్‌యాదవ్



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమడగూరు, జూన్ 2 ప్రభాతవార్త

అమడగూరు పోలీసు స్టేషన్ లో ఆదివారం వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలతో నల్లమాడ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ ఎన్నికల కౌంటింగ్ విషయమై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపోటములు సహజమని వాటిని ఆసారా చేసుకుని గొడవలకు పాల్పడకుండా కుటుంబసభ్యులతో సంతోషంగా వుండాలన్నారు. బడగు, బలహీన వర్గాల పేద కుటుంబాలు ఎంతో మంది గొడవల్లో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అలాంటి దుర్ఘటనలు జరగకుండా ప్రశాంత జీవితాన్ని గడపాలని ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇలాంటివి చాలా జరుగుతున్నాయని ఈ విషయాన్ని ప్రతి ఒక్క సామాన్య కుటుంబం వారు గమనించాలన్నారు. పెట్రోల్‌ను లూజ్ బాటిళ్లలో అమ్ముతున్న వారిని ఆయా పార్టీ నాయకులు వారిని అదుపులో పెట్టుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మక్బూల్‌బాష, హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్, రమేష్, చంద్ర, రత్నాకర్, మున్ని, భార్గవ్, తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.